కలసికట్టుగా జగనన్నను సీఎంను చేసుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ , పక్కన సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్

ఎమ్మెల్సీ, కృష్ణా గుంటూరు జిల్లాల కో–ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్

గుంటూరు రూరల్: ప్రతి కార్యకర్తా, అభిమాని, నాయకుడు కలసికట్టుగా కృషిచేసి జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా తయారవ్వాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ గుంటూరు, కృష్ణా జిల్లాల కో–ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. రూరల్ మండలంలోని మిర్చి యార్డు సమీపంలో గల అట్లాంటిస్ హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్నను ముఖ్యమంత్రిగా, ప్రత్తిపాడులో బలసాని కిరణ్‌కుమార్‌ను ఎమ్మెల్యేను చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందిందంటే, అది జగనన్న ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజవర్గం సమన్వయకర్తగా నియమించిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటానని చెప్పారు. ప్రత్తిపాడు గడ్డ కిరణ్‌కుమార్ అడ్డాగా తయారు చేసే విధంగా ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గాన్ని గెలిపించుకుని, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు తాను ఒక సైనికుడిగా ప్రతి ఒక్కరితో పని చేస్తానని చెప్పారు. వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు తాడిశెట్టి మురళి మాట్లాడుతూ కిరణ్ అన్న సౌమ్యుడని, చదువుతో పాటు మంచి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన గతం నుంచి తనకు తెలుసునని, మంచి సేవా భావం ఉన్న వ్యక్తని, ప్రతి ఒక్కరూ ఆదరించాలని సూచించారు. జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, మహిళా విభాగం నాయకురాళ్లు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

గుంటూరు రూరల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాల్ని అందిస్తున్నారని అర్బన్ క్లస్టర్- 2 కన్వీనర్ బండారు శ్రీనివాసరావు తెలిపారు. 48వ డివిజన్‌లోని 203 సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో జగనన్న ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఖాతాల ద్వారా, వివిధ అభివృద్ధి కార్యక్రమల ద్వారా అందించిన సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రజల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం నుంచి జగనన్న అందించిన సంక్షేమ పథకాల్ని వివరించి, వారి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి లక్కిరెడ్డి మనోహర్‌రెడ్డి, కంది సంజీవరెడ్డి, దారా హేమప్రసాద్, బైరెడ్డి సుంకిరెడ్డి, బాపతు రాజు, చెంచు, వేణు, ఓబులయ్య, రామభాస్కర్‌రెడ్డి, రాచకొండ ముత్యాల రాజు పాల్గొన్నారు.

చౌడవరంలో...

26వ డివిజన్ 189వ సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో అర్బన్ క్లస్టర్- 1 కన్వీనర్ ఏటుకూరి విజయసారథి పాల్గొన్నారు. జగనన్న ప్రభుత్వం స్థానిక ప్రజలకు రూ. 9 కోట్లతో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్టికతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇళ్లకు వెళ్లి ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన మహా యాగం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య

పెదకాకాని: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీ కోటి లలితానామ జప యజ్ఞ పూర్వక ఏకాథ కుండాత్మక సప్తమ సహస్ర చండీ మహారుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహాయాగం, పూజలు బుధవారం నిర్వహించిన మహా మంగళ పూర్ణాహుతితో ముగిశాయి. ఉదయం 8 గంటల నుంచి క్రతువుల్ని నిర్వహించారు. మహా యాగం సందర్భంగా అగ్ని రూపంగా ఉన్న శ్రీ దుర్గాదేవికి మూల మంత్ర హోమం, జపాలు, మహా మంగళ పూర్ణాహుతి, వసోర్ధార,యజ్ఞరక్షధారణ, వేదాశీర్వచనంతో పాటు ఋత్విక్కులకు సన్మానం చేశారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మహా మంగళ పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ సహాయ కమిషనరు నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు స్వాగతం పలికారు.











ప్రజా సేవకుడా..
వర్ధిల్లు వందేళ్ళు...
Happy Birthday
ప్రజలతో కలిసి నడిచారు... నడుస్తూనే ఉన్నారు...
నడుస్తూనే ఉంటారు.
ఎందుకంటే ప్రజలే ఆయన శ్వాస..ధ్యాస...
ప్రజల కోసం దేనికైనా సిద్ధం...
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
* రైతు భరోసా కేంద్రాలు
* ఉచిత పంటల భీమా
* ఆరోగ్య శ్రీ
* ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్
* ఫీజు రీయింబర్స్‌మెంట్
* అమ్మఒడి
* వృద్ధాప్య పెన్షన్
* పోర్టుల అభివద్ధి
* ఋణ మాఫీ
* జలయజ్ఞం
* మద్య నియంత్రణ
* వైయస్ఆర్ ఆసరా
* వైయస్ఆర్ చేయూత
* పేదలందరికి ఇల్లు
మీతోనే మా పయనం.. మీ మాటే మాకు వేదం...
మేకతోటి దయాసాగర్ IRS (Rtd)
మేనేజింగ్ డైరెక్టర్
మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్
మేకతోటి సుచరిత
హోమ్ శాఖ మాజీ మంత్రివర్యులు,
ప్రత్తిపాడు శాసనసభ్యురాలు
తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త